ఆదివారం డిసెంబరు 17, 2017



అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ఏలూరులో దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్‌కు సత్కారం. చిత్రంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రసాద్ తోటకూర, నాగసుశీల తదితరులు

# అక్కినేని చదువుకోలేదనేది అబద్ధం

- 'సుప్రీం' న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్
- తొమ్మిది మందికి అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పురస్కారాలు

ఈనాడు, ఏలూరు: సర్వస్వం తెలిసిన మహామేధావి అక్కినేని నాగేశ్వరరావు అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన డాక్టర్ అక్కినేని అంతర్జాతీయ పురస్కార ప్రదానోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అక్కినేని చదువుకోలేదని చెబుతుంటారని... అది అబద్ధమని, చరిత్ర కంఠస్థం చేసిన వాడు కాదు మేధావి.. చరిత్ర సృష్టించినవాడే మేధావి.. అని ఒక సూక్తి గుర్తుకొస్తుందని, ఆయన కూడా అదే కోవకు చెందుతారని వివరించారు. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి కొంగర విజయలక్ష్మి మాట్లాడుతూ ఆణిముత్యాల వంటి వ్యక్తులను ఎంపిక చేసి సత్కరిస్తుండటం హర్షణీయమన్నారు. అక్కినేని కుమార్తె నాగ సుశీల తన ప్రసంగంలో అందరూ అనుకున్నట్లుగా బాలరాజు సినిమా చూసి నాన్నను అమ్మ పెళ్లి చేసుకోలేదని, ఆమె బంధువుల అబ్బాయితో వివాహం ఇష్టం లేక... ఎవరికీ తెలియకుండా వచ్చి ఏలూరులో పెళ్లిచూపుల్లో పాల్గొన్నారని వివరించారు. సినీప్రముఖులు డాక్టర్ కె. విశ్వనాథ్, గొల్లపూడి మారుతీరావు, గీతం విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు ఎంవీవీఎస్ మూర్తి, ప్రముఖ వైద్యుడు గుడారు జగదీష్, ఉషా గ్రూపు సంస్థల ఛైర్మన్ బాలకృష్ణ, సంఘ సేవకుడు మాయలూరి మనోహర్‌రెడ్డి, అంధమేధావి షాకీర్ మహ్మద్, కెప్టెన్ అన్నే దివ్య, జానపద కళాకారుడు వంగపండు ప్రసాదరావులను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రసాద్ తోటకూర సత్కరించారు.

ఈనాడు
పశ్చిమగోదావరి



ఏలూరులో శనివారం అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవ సభలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, వేదికపై ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి కొంగర విజయలక్ష్మి, అక్కినేని నాగ సుశీల, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రసాద్ తోటకూర తదితరులు - ఏలో

(P.T.O)